సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శుక్రవారం, మే 03, 2024

డిజిటల్



- మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగురుడం ఖాయం
- సిద్దిపేటకు శనిలా కేసీఆర్ హరీష్‌రావు..
- భూములు లాక్కున్నాడు కావాలా?
- ప్రజల మధ్యలో ఉన్న అభ్యర్థి కావాలో? ఆలోచించండి
- వెంకట్రామిరెడ్డికి డిపాజిట్ రాదు..
- పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేసి తీరుతా.. రాజీనామా రెడీ చేసుకో
- సిద్దిపేటలో రోడ్ షో.. కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

## లక్ష మెజారిటీతో

2 లో..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# నీలం గెలుపు పక్కా



బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

## రేవంత్‌రెడ్డి రీసర్చ్ చేసి మరీ

# దోపిడీ చేస్తున్నారు

తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) : రేవంత్ రెడ్డి రీసర్చ్ చేసి మరీ దోపిడీ చేస్తున్నారని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఇవాళ బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అబద్దాల పునాదుల మీద, రాష్ట్ర ప్రజలని మోసం చేసి గద్దేనెక్కిండని, కడుపు కట్టుకుంటే 40 వేల కోట్లు బ్యాంక్ లకు కట్టొచ్చు అంటున్నావు.. ఎలా వస్తాయన్నారు. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ టాక్స్ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దందా అని, హైదరాబాద్ పరిసరాల్లో పర్మిషన్ లు ఆపి... ఇప్పుడు పర్మిషన్ లు ఇవ్వడానికి కారణమన్నారు మహేశ్వర్ రెడ్డి. 2022.. 23లో మూడు వేల ప్రాజెక్ట్ లకు పర్మిషన్ లు ఇచ్చారని, ప్రతి ఏడాది 120 కోట్ల చదరపు అడుగులు అనుమతులు ఇస్తున్నారని ఆయన వెల్లడించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ .. సెటిల్ మెంట్ ఇమేజ్ గా మారిందట.. రేవంత్ రెడ్డి చదరపు అడుగుకు వంద రూపాయలు అడుగుతున్నారు అట.. బిల్డర్లు అంత ఇవ్వలేము అంటే చివరికి 65 రూపాయలకు ఫిక్స్ చేసుకున్నారు అట అని ఆయన అన్నారు. అంత క్యాష్ అండ్ క్యారీ బిల్లులు ఉండవని, వేల కోట్లు అవినీతి జరుగుతుందన్నారు. కేటీఆర్ కి ఇచ్చినట్టు ఫ్లాట్స్ ఇస్తామని అంటే డబ్బులే ఇవ్వాలని అంటున్నారు అట.. ఎన్నికల్లో విచ్చల విడిగా ఖర్చు పెట్టాలని చూస్తున్నారని, దోపిడీ కి రాష్ట్ర ఆదాయానికి సంబంధం ఏంటి రేవంత్ రెడ్డీ...(రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో వినిపించిన మహేశ్వర్ రెడ్డి).. రేవంత్ రెడ్డి దొరికిపోయాడన్నారు. మరో రెండు మూడు రోజుల్లో మరో టాక్స్ బయట పెడతా అని, రిజర్వేషన్ ల పై రేవంత్ రెడ్డీ మూర్ఖత్వం తో మాట్లాడుతున్నారని, రిజర్వేషన్ లని బీజేపీ పెంచింది కానీ తగ్గించలేదన్నారు మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.



## మైనార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)** : చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఈనెల 6వ తేదీన మైనారిటీ నాయకులతో కలిసి నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే కేపీ. వివేకానంద హాజరవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ, మక్సుద్ అలీ, డాక్టర్ హుస్సేన్, యూసుఫ్, సలీం జావిద్ బేగ్, ఇబ్రహీం ఖాన్, ఎండీ. ఫిరోజ్, మోయిజ్, అర్షద్, నదీమ్ రాయ్, శన్ను, మూసా ఖాన్, మంజూర్ అలీ తో పాటు ఇతర మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన ఆకాతాయికి దేహశుద్ధి

### పోలీసులకు అప్పగించిన స్థానికులు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)** : గాజులరామారం పరిధిలోని ఉషోదయ కాలనీ లో గురువారం ఉదయం కాలనీ లోని పార్క్ వద్ద ఒక యువకుడు పార్క్ కు వచ్చే ఒక మహిళా పట్ల అసభ్యం గా ప్రవర్తించడంతో ఇది గమనించిన స్థానికులు ఆకాతాయి ని పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఆ యువకున్ని స్తంబానికి కట్టి వేసి స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది సకాలం లో చేరుకొని మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆకాతాయి ని పెట్రోలింగ్ వాహనం లో పోలీస్ స్టేషన్ కు తరలించారు.సకాలంలో వెంటనే స్పందించిన కాలనీ యువకులను పోలీసు లు అభినందించారు. కాలనీ లలో అనుమానస్పదం గా ఎవరైనా తిరుగుతూ కనిపిస్తే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకున్ని పట్టుకున్న వెంటనే పోలీసు లకు సమాచారం ఇవ్వడం తో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది సమాచారం అందుకున్న వెంటనే చేరుకొని, ఆకాతాయిని అదుపులోకి తీసుకోవడంతో స్థానికులు పోలీసులను అభినందించారు.

# లక్ష మెజారిటీతో నీలం గెలుపు పక్కా

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**తెలంగాణ ప్రభ, (సిద్దిపేట)** : మెదక్ పార్లమెంట్ నుంచి బలహీనవర్గాల బిడ్డ నీలం మధు ముదిరాజ్ ను పార్టీ అధిష్టానం బరిలోకి దించింది అని,పార్టీ కార్యకర్తల త్యాగాల వల్లనే మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేటలో నిర్వహించిన రోడ్ షో కు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.సిద్దిపేట బస్టాండ్ చౌరస్తా కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు.లక్ష మెజారిటీతో అభ్యర్థి నీలం మధు గెలవబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు.రైతుల భూములు గుంజుకొని మల్లన్న సాగర్ కట్టిన వారు కావాలా? లేక బడుగు బలహీన వర్గాల బిడ్డ కావాలా? అని ఆలోచన చేయాలన్నారు. రైతులపైన అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించిన చరిత్ర వెంకట్రామిరెడ్డిదని దుయ్యబట్టారు.భూములు గుంజుకొని ఈ ప్రాంతాన్ని కొల్లగొట్టింది వెంకట్రామి రెడ్డి కాదా..? ఆయనకు ఈ ప్రాంతంలో డిపాజిట్ రాకుండా చేయాలన్నారు.45 ఏళ్ల నుంచి సిద్దిపేట నియోజకవర్గంలో మామ, అల్లుడు శని లా పట్టి పీడిస్తున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రజలను పట్టి పీడిస్తున్న బ్రహ్మ రాక్షసుల నుంచి విముక్తి చేయడానికే ఈ గడ్డమీదకు వచ్చానని ఘాటుగా విమర్శించారు.1980లో ఇందిరాగాంధీ ని గెలిపించి



ప్రధానిని చేసిన చరిత్ర మెదక్ ది అని,ఇందిరమ్మ మెదక్ కు అనేక పరిశ్రమలు తీసుకువచ్చిందని గుర్తు చేశారు.ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ నుంచి బలహీన వర్గాల బిడ్డకు కాంగ్రెస్ అవకాశం చిందని సీఎం తెలిపారు. సిద్దిపేట గడ్డ పైన మూడు రంగుల జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసలుగా బతకాల్సి వస్తుందన్నారు.దొరల గడిలను బద్దలు కొట్టాలంటే నీలం మధు ముదిరాజ్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్ షో, మీటింగ్ కు చేసిన అశేష జన వాహిని చూస్తే నీలం మధు గెలుపు ఖాయమన్న నమ్మకం తనకు కలిగిందన్నారు.



#### ఆగస్టు 15 నాడు సిద్దిపేట ప్రజలకు విముక్తి..

హరీష్‌రావు.. రాసి పెట్టుకో.. కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేసే బాధ్యత తనదేనని సీఎం స్పష్టం చేశారు. ఆగస్టు 15 నాడు సిద్దిపేట ప్రజలకు శనీశ్వర్ రావుకు విముక్తి కలబోతోందన్నారు. సిద్దిపేటకు మళ్లీ వస్తా.. కొత్త ఎమ్మెల్యేను గెలిపిస్తా.. లక్ష మందితో సిద్దిపేటలో ఇదే చౌరస్తాలో సభ పెడతా అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ అద్దంకి దయాకర్, నిర్మలా జగ్గారెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నరసింహారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ టీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, మదన్‌రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, కాటా శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓకు ఉపాధ్యాయ సంఘాల సన్మానం

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల)** : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి నిరంతరం ఉపాధ్యాయులను విద్యార్థులను అధికారులను ప్రోత్సహించి,పర్యవేక్షించి రాష్ట్రస్థాయిలో పదవ తరగతి ఫలితాల్లో మూడవ స్థానం పొందడానికి విశేష కృషి చేసిన జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్‌ని గురువారం ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించి సన్మానించారు.

గత సంవత్సరం 6వ ర్యాంకు నుంచి ఈ సంవత్సరం రాజన్న సిరిసిల్ల జిల్లా మూడో స్థానం పొందిందని అన్నారు. రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించడంలో దీఈఓ కృషి కీలకమైనదని అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వచ్చే సంవత్సరం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏసీజీ వెంకటేశ్వరరావు ను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పీజీహెచ్ఎం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్.మోతిలాల్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్ , బీటీఎఫ్ అధ్యక్షులు కుమ్మరి మల్లేశం, పేట అధ్యక్షుడు దేవత ప్రభాకర్, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు పురుషోత్తం, నీరజ వెంకటస్వామి పాల్గొన్నారు.



# కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

## దౌలాబాద్‌లో రోడ్ షోలో మాజీ మంత్రి హరీష్‌రావు

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని ఓడించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. గురువారం నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ లో రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. ఐదు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క ఆమె నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో వెంకటరామిరెడ్డిని కారు గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో మళ్లీ మన బీఆర్ ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం రూ.300 ఉన్న సిలిండర్ వెయ్యి రూపాయలకు పెంచారన్నారు. 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధర డీజిల్ ధర పెంచిన ఘనత బీజేపీ పార్టీ అని ఆయన అన్నారు. వెంకటరామిరెడ్డిని గెలిపిస్తే రూ.100 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని ఆయన అన్నారు. మెదక్లో గల సమస్యలను తెలుసుకొని అభివృద్ధి చేస్తానన్నారు. మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పేదవారి గురించి ఒక్క రూపాయికే ఫంక్షన్ హాల్ తన సొంత డబ్బులతో నిర్మించి ప్రతి ఒక్కరికి వివాహం చేసుకునే సౌకర్యం కల్పిస్తానని ఆయన అన్నారు. 13వ తారీకు జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు లేనిపోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క ఆమె నెరవేర్చకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవేందర్ రెడ్డి, హత్నూర మండల్ ఎంపీపీ నర్సింలు యాదవ్, బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు తుమ్మలపల్లి కిశోర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.





## వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో గురువారం బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కలిసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా ఉపాధి హామీ పని వద్దకు వెళ్లి మహిళలతో మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓట్లను అభ్యర్థిస్తూ ప్రచారం చేయడం జరిగింది. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామ ని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ కరికవేణి కుంటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల కనకయ్య, కోయ్యడ నాంపల్లి,మిట్టపల్లి జవహర్ రెడ్డి, అడ్డగట్ల భాస్కర్, కుర్మ రాజు, బాలయ్య, పరుశరాములు, ఎల్లయ్య తదితరుల గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన డీఈవో

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్ల లో 10 వ తరగతిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అభినందించారు.ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 9 కి పైగా జిపిఎ సాధించిన 30 మంది విద్యార్థులను ఈరోజు కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ అభినందించారు.

ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ పాఠశాలలో 110 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 110 మంది పాసయ్యారన్నారు. 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా నిలిచిందని అన్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఫలితాల సాధనలో విద్యార్థులు ఉపాధ్యాయులు కృషి చేశారని అన్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ వెంకటేశ్వర రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ పాతూరి మహేందర్ రెడ్డి ,పాకాల శంకర్ గౌడ్ ,కుమ్మరి మల్లేశం,దేవత ప్రభాకర్, నసీరుద్దీన్, నారాయణ, నీరజ, సత్యకుమారి, అజయ్, వెంకటేశం వెంకటస్వామి, రామకృష్ణ, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.






## అసలైన భూకబ్జాదారు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** అసలైన భూకబ్జాదారు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు. గురువారం కోరుట్ల పట్టణం లోని జువ్వాడి భవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ కూడా భూకబ్జాదారులే అని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆరోపించడాన్ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ పార్టీని వీడిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు భూకబ్జా చేసింది నిజమైతే ఇన్ని రోజులు వారిని ఎందుకు ఉపేక్షించావని శాసన సభ్యునిగా వారిపై ప్రభుత్వపరంగాపార్టీ పరంగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. అసలైన భూకబ్జాదారు నువ్వేనని ఖాదీ బోర్డుకి సంబంధించిన భూములు అక్రమంగా అమ్ముకొని కోట్లాది రూపాయలు వెనుకేసుకున్నది నిజం కాదా అని ఆయన నిలదీశారు. అభివృద్ధి గురించి విద్యాసాగర్ రావు మాట్లాడడం హాస్యాస్పదమని అభివృద్ధి అంటే ఏమిటో విద్యాసాగర్రావుకు తెలుసా అని ప్రశ్నించారు గతంలో ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించని పక్షంలో ఫ్యాక్టరీ గేటుకు ఉరివేసుకుంటానని చెప్పిన విద్యాసాగర్ రావు ఫ్యాక్టరీ తెరిపించను లేదు ఉరి వేసుకొను లేదు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా భూకబ్జాదారులు ఎవరో బహిరంగంగా బయటపెడితే వారిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అవినీతిపరులు ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్య లేదని నీలాగా అవినీతికి పాల్పడలే వారిని కాపాడబోమని అన్నారు అవినీతికి పాల్పడ్డ అతిపెద్ద భూకబ్జాదారు నువ్వే కాబట్టి ఈ 15 సంవత్సరాల్లో ఈ భూకబ్జాదారుల విషయం నీకు గుర్తు రాలేదా ఈరోజు ఆరోపణలు చేస్తున్నావు అని కృష్ణారావు విమర్శించారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కోటదుర్గరాజ్, కాస సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ఉచిత క్రీడాశిక్షణ శిబిరాలు



**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ఈ నెల 5వ తేదీ నుంచి 31 తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ& జిల్లా యువజన & క్రీడల శాఖ సౌజన్యంతో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో మే5వ తేదీ నుండి బాల, బాలికలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఉదయం వ్యవసాయ మార్కెట్ పక్కన మైదానంలో, సాయం త్రం ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో కబడ్డి, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్ ఆట లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. బాల, బాలికలు అందరూ ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకోవచ్చు. 94404 45922, 94411 70270, 94403 50422, 98857 96519, 99663 74646, 95050 86878నంబర్లలో సంప్రదించవచ్చు.

## సీనియర్ సిటీజెన్స్‌కి సన్మానం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** తెలంగాణ ఆల్ సీనియర్ సి టీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యం లో మే డే వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ కా ర్యాలయంలో టీ సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలోఆరుగురు కార్మిక సీనియర్ సిటీజేన్లను సన్మానించారు.